ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 1 | సంచిక: 325 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 29 ఫిబ్రవరి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటన..

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

తూత్తుకుడి, ఫిబ్రవరి 28 (ప్రభాత ఉదయం): తమిళనాడులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు ప్రధాని మోదీ. తూత్తుకుడి కేంద్రంగా నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజెన్ హబ్ పోర్ట్‌ను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టుల్లో ఔటర్ హార్బర్, కంటైనర్ టెర్మినల్స్ కూడా ఉన్నాయ్. మొత్తంగా 17వేల కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు మోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. కులశేఖరపట్టణంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ.. రెండో అంతరిక్ష నౌకాశ్రయానికి శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ. 2వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ స్పేస్‌పోర్ట్‌ను ..మిగతా 2లో



మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డి ను శాలువాతో సత్కరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా శ్రీనివాసరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా తనను నియమించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. ఈ మేరకు బుధవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే మరిన్ని పోస్టులతో కలిపి పాఠశాల విద్యాశాఖ కొత్త నోటిఫికేషన్ వేయనున్నట్లు సమాచారం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్‌లో 5089 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సంగతి తెలిసిందే. తాజాగా ఈ నోటిఫికేషన్ రద్దు చేసిన ప్రభుత్వం.. మరిన్ని పోస్టులు కలిపి ఫ్రెష్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే పాత గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేసి ఫ్రెష్ నోటిఫికేషన్ ఇచ్చిన సర్కార్.. తాజాగా పాత డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేయడం గమనార్హం.

ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై విచారణ

- అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని సీఎం ఆదేశాలు
- హుస్సేన్ సాగర్ చుట్టూ దుబాయ్ మోడల్ టూరిజం స్పాట్
- రీజనల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధి విస్తరణకు నిర్ణయం
- హెచ్ఎండీఏ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక అధికారులు, కట్టుదిట్టమైన చర్యలు
- లే అవుట్లలోని ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు
- హెచ్ఎండీఏ అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత ఉదయం): అవుటర్ రింగ్ రోడ్డు టోల్ టెండర్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయానికి గండి పడేలా తక్కువ రేటుకు టెండర్లు కట్టబెట్టిన తీరుపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస రేట్ నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారని హెచ్ఎండీఏ అధికారులను ప్రశ్నించారు. అందులో ఎవరెవరి ప్రమేయముంది.. ఏయే సంస్థలున్నాయి.. ఎవరెవరు బాధ్యులెవరో అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ టెండర్లలో జరిగిన అవకతవకలు, అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరుపై పూర్తి వివరాలను సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రా పాలీకి బాధ్యతలు అప్పగించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫైళ్లు ఏవైనా మిస్సయినట్లు గుర్తిస్తే.. వెంటనే సంబంధిత అధికారులు, బాధ్యులైన ఉద్యోగులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ ..మిగతా 2లో

హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) హెచ్ఎండీఏ కార్యాలయంలో ఆ విభాగం డైరెక్టర్లే లక్ష్యంగా విజిలెన్స్ సోదాలు కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం దాదాపు 50 మంది స్పెషల్ టీమ్‌తో అమీర్‌పేట్ మైత్రీవనం నాలుగో అంతస్తులో అధికారులు తనిఖీలు కొనసాగిస్తున్నారు.గత ప్రభుత్వంలో.. తొమ్మిదేళ్లపాటు అనుమతులు జారీ చేసిన ఫైల్స్‌పై విజిలెన్స్ ఆరా తీసినట్లు సమాచారం. ఈ క్రమంలో వాటిని సీజ్ సైతం చేసినట్లు తెలుస్తోంది. హెచ్ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు శ్రీనివాస్, విద్యాధర్ గతంలో అనుమతించిన ఫైల్స్‌పై విజిలెన్స్ విచారణ చేపట్టే అవకాశం ఉంది. అరెస్ట్ వారెంట్‌తో అధికారులు అక్కడికి వెళ్లడంతో.. ఏం జరగబోతుందా? అనే ఉత్కంఠ నెలకొంది. ఆన్‌లైన్ డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులను ముందే హెచ్చరించిన సంగతి తెలిసిందే. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లేఅవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. కాగా, హెచ్ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. అమీర్‌పేట్‌లోని స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో ఉన్న హెచ్ఎండీఏ కార్యాలయంలో వివిధ జోన్‌లకు చెందిన ఫైళ్లను తెప్పించుకొని తనిఖీ చేశారు. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్ఎండీఏలోని ఫుట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి జోన్‌లకు చెందిన ప్లానింగ్ అధికారులు,ఏపీఓలను తమ వద్దకు రప్పించుకొని పలు అనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హైరైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు.

డాక్టర్ జి చిన్నారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దామోదర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎం.దామోదర్ రెడ్డి

డాక్టర్ చిన్నారెడ్డి ఎంపిక పట్ల హర్షం

ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దామోదర్ రెడ్డి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రణాళికా సంఘం బోర్డు ఉపాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల చిన్నారెడ్డిని బుధవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దామోదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లెల్ల చిన్నారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం ఎం.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ, మంత్రి, ఏఐసీసీ కార్యదర్శిగా పనిచేసిన అనుభవం సొమ్ముడిగా పేరుఘటించిన చిన్నారెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రణాళిక సంఘం బోర్డు ఉపాధ్యక్షుడిగా నియమించడం హర్షించదగ్గ విషయం అన్నారు.

తెలంగాణలో మోదీ టూర్ ఫిక్స్

దానికి ముందే ఎంపీ అభ్యర్థుల ప్రకటన..?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 28 (ప్రభాత ఉదయం): పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ తరుణంలో భారతీయ జనతా పార్టీ స్పీడు పెంచింది.. 17 సీట్లలో దాదాపు 10కి పైగా సీట్లే టార్గెట్‌గా ముందుగు దూసుకెళ్తోందిన. ఇప్పటికే9.. తెలంగాణలో ఎన్నికల శంఖారావం పూరించిన భారతీయ జనతా పార్టీ.. ఎన్నికల కోడ్ కంటే ముందే ప్రధాని సహా అగ్రనేతల పర్యటనతో ప్రచారాన్ని మరింత హెూరెత్తించబోతుంది. అందుకు తగ్గట్టుగానే రాష్ట్ర నేతలు ప్లాన్ చేశారు. మార్చి 4, 5 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి రాబోతున్నారు. 4న ఆదిలాబాద్ జిల్లా కార్యక్రమాల్లో, 5న సంగారెడ్డి జిల్లా ప్రొగ్రామ్స్ లలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలతో పాటు పార్టీ ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభల్లో మోడీ పాల్గొంటారు. మార్చి 4న ఉదయం ప్రధాని మోడీ నాగ్ పూర్ ఎయిర్ పోర్ట్ నుంచి 9.20 కి హెలికాప్టర్ లో బయలుదేరుతారు. 10.20కి ఆదిలాబాద్ చేరుకొని.. 11 గంటల వరకు పలు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఆ తర్వాత 11.15 నుంచి ..మిగతా 2లో

ఐఏఎస్‌ల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా, మరో ఐదుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మెదక్ జిల్లా కలెక్టర్ గా రాహుల్ రాజ్, ఆదిలాబాద్ కలెక్టర్ గా రాజర్నిషా, కుమురం భీ ఆసిఫాబాద్ కలెక్టర్ గా స్నేహ శబరీష్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ గా హేమంత కేశవ పాటిల్ ను బదిలీ చేసింది. జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ గా బీ.హెచ్.సహదేవరావును ..మిగతా 2లో

గ్రేటర్ ప్రజలకు మున్సిపల్ శాఖ గుడ్‌న్యూస్

ఆస్తి పన్నులో భారీ డిస్కౌంట్..

90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఓటీఎస్ వన్ టైం సెటిల్‌మెంట్ స్కీం

సిటీ బ్యూరో,ఫిబ్రవరి 28 (ప్రభాత ఉదయం): తెలంగాణలోని ఆస్తిపన్ను బకాయిదారులకు పురపాలకశాఖ బుధవారం శుభవార్త చెప్పింది.జీహెచ్ఎంసీ యాక్ట్ 1955 సెక్షన్ 679-ఈ ప్రకారం ఆస్తి పన్నులో భారీ డిస్కౌంట్‌ను ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది.90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఓటీఎస్ వన్ టైం సెటిల్‌మెంట్ స్కీంను ప్రకటించింది. జీహెచ్ఎంసీ సహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు,నగరపాలికల్లో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో కోట్లు బకాయిలు పేరుకపోవడంతో వాటిని ..మిగతా 2లో

ఐపీఎస్‌ల బదిలీ

మొదటి పేజీ తరువాయి...

నియమించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 8 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 32 మంది డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. జగిత్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పర్సా రాంబాబు, హనుమకొండ అదనపు కలెక్టర్ గా ఎ.వెంకట్ రెడ్డి, సూర్యాపేట అదనపు కలెక్టర్ గా బీఎస్.లత, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ గా డి.వేణుగోపాల్, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ గా సీహెచ్ మహేందర్ బదిలీ అయ్యారు.

తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటన..

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేయనున్నారు. శ్రీహరికోటకు ప్రత్యామ్నాయంగా దీన్ని నిర్మిస్తున్నారు. శ్రీహరికోట కంటే కులశేఖరపట్టణం.. భూమధ్యరేఖకు దగ్గరగా ఉండటంతో రాకెట్ విడిభాగాల రవాణా మరింత ఈజీకానుంది. సమయం, ఖర్చు రెండూ తగ్గనున్నాయి. %ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తమిళనాడులోని తిరునెల్వేలిలో పర్యటించిన ప్రధాని మోదీ.. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ఇస్రో శాస్త్రవేత్తలను అవమానించిందంటూ ఆరోపించారు. డీఎంకే ఏ పనీ చేయని పార్టీ అని, తప్పుడు క్రెడిట్ తీసుకునేందుకు ముందుందంటూ ప్రధాని మోదీ విమర్శించారు. కేంద్ర పథకాలపై స్టిక్కర్లు వేసి ప్రజల్లో తప్పుడు ప్రచారం చేసే పని ఈ పార్టీ చేసిందన్నారు.

ఓఆర్ఆర్ టోల్ టెండర్లపై విచారణ

మొదటి పేజీ తరువాయి...

నుంచి పూర్తి నివేదిక అందిన తర్వాత కేబినేట్లో చర్చించి ఈ టెండర్ల వ్యవహారాన్ని సీబీఐ లేదా అదే స్థాయి మరో దర్యాప్తు సంస్థకు అప్పగిస్తామని సీఎం చెప్పారు. బుధవారం సచివాలయంలో హెచ్ఎండీఏ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. టెండర్లకు ముందు ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రతి నెలా గరిష్ఠంగా టోల్ వసూళ్లతో ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం వచ్చేదని అధికారులు సీఎం వివరించారు. అలాంటప్పుడు 30 ఏండ్లకు రూ.18 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని కేవలం రూ.7380 కోట్లకు ఐఆర్ బీ కంపెనీకి ఎలా అప్పగించారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. హెచ్ఎండీఏ అనుసరించిన టెండర్ విధానంతోనే ప్రభుత్వం రూ.15 వేల కోట్లకుపైగా నష్టపోయిందని సమావేశంలో ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. హెచ్ఎండీఏ రెండు కంపెనీలతో డీపీఆర్ తయారు చేయించటం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం తెచ్చే డీపీఆర్ ను ఎంచుకుందని చర్చకు వచ్చింది. అందుకే ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణ చేయిస్తేనే, నిజాలు బయటకు వస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. టెండర్ దక్కించుకున్న కంపెనీ ప్రభుత్వంతో చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్ ను చూపించి 49 శాతం వాటాను విదేశీ కంపెనీలకు అప్పగించిందని, విదేశీ కంపెనీతో ఆ సంస్థ చేసుకున్న లావాదేవీలపై కూడా దర్యాప్తు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల వైపు ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్ గా తీసుకుని హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. క్రమంగా రీజనల్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని సూచించారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానం ఉండేలా రేడియల్ రోడ్లు నిర్మించాలని చెప్పారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన సిటీతో పాటు కొత్తగా విస్తరిస్తున్న చుట్టుపక్కల మున్సిపాలిటీల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా ప్రత్యేక కన్సల్టెన్సీతో సిటీ అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాలని సీఎం సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెర్వులు, కుంటలను పరిరక్షించాలని, మరోవైపు ల్యాండ్ పూలింగ్ను వేగవంతం చేయాలని సీఎం చెప్పారు. అవసరమైతే ల్యాండ్ పూలింగ్, అక్కడి స్థలాల అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకోవాలని, సమన్వయంతో పని చేయాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 8374 ఎకరాల ల్యాండ్ పార్శిళ్లు ఉన్నాయి. వీటిలో 2031 పార్శిళ్లు వివిధ స్థాయిల్లో కోర్టు కేసుల్లో ఉన్నాయి. హెచ్ఎండీఏ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, డిజిటల్, జీపీఎస్ విధానాలతో ఎక్కడ ఎంత స్థలముందో మ్యాపింగ్ చేయాలని సీఎం సూచించారు. తమ పరిధిలో ఉన్న స్థలాలతో హెచ్ఎండీఏ ఆదాయం పెంచుకునే చర్యలు చేపట్టాలని చెప్పారు. అడ్వర్టయిజ్మెంట్ల ద్వారా వచ్చే ప్రకటనల ఆదాయంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పార్శిల్స్, చెర్వులు, కుంటలు ఆక్రమణకు గురవకుండా చూసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని సమావేశంలో చర్చ జరిగింది. డీఐజీ స్థాయిలో ఒక ఐపీఎస్ అధికారిని నియమించాలని, ఇద్దరు ఎస్పీ ర్యాంకు అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తో పాటు వరంగల్, కరీంనగర్ తదితర పట్టణాలన్నింటా లే అవుట్లలో కమ్యూనిటీ అవసరాలకు ఇచ్చిన స్థలాలు తమ అధీనంలో ఉన్నాయా.. లేదా ఆక్రమణకు గురయ్యాయా.. వెంటనే సర్వే చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలల ఏర్పాటుకు ముందుకొచ్చే కార్పొరేట్ కంపెనీలు, పేరొందిన పాఠశాలల యాజమాన్యాలకు వీటిని అప్పగించాలని సూచించారు. ఆ ప్రాంతంలోని పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు కనీసం 25 శాతం కోటాగా ఉచితంగా అడ్మిషన్లు ఉండేలా చూడాలని, దీంతో అన్ని ప్రాంతాల్లో ఆదర్శ పాఠశాలలు అందుబాటులోకి వస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ హుస్సేన్సాగర్ సమీపంలోని పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరంగా ఉండే అందమైన జోన్ గా తీర్చిదిద్దాలని సీఎం అధికారులకు సూచించారు. ఇటు అంబేద్కర్ విగ్రహం, ఎన్టీఆర్ పార్కు, తెలంగాణ అమరుల జ్యోతి, అటు నెక్లెస్ రోడ్డు నుంచి ఇందిరా పార్కు, సంజీవయ్య పార్కు వరకు మొత్తాన్ని ప్రపంచ స్థాయి సందర్శనీయ ప్రాంగణంగా తయారు చేయాలని సీఎం సూచించారు. హుస్సేన్ సాగర్ చుట్టూ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణలను తొలిగించి, పర్యాటకులు, సిటీ ప్రజలు తీరికవేళలో ఆనందంగా గడిపేలా ఈ ప్రాంతం ఉండాలని సీఎం అధికారులకు వివరించారు. దుబాయ్ తరహాలో స్కై వాక్ వే, ఫుడ్ స్టాళ్లు, చిల్డ్రన్ అమ్యూజ్మెంట్ జోన్, గ్రీనరీ ల్యాండ్ స్పేస్లను..అభివృద్ధి చేయాలని సూచించారు. అవసరమైతే ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలను మరో రూట్ మళ్లించి, దీన్ని పర్యాటక జోన్ గా మార్చాలని సూచించారు. వెంటనే అంతర్జాతీయ స్థాయి కన్సల్టెన్సీలతో ఈ ప్రాజెక్టు నమూనాలు తయారు చేయాలని సీఎం సూచించారు.

ఎమ్మెల్సీ ఓటర్ల పై అఖిల పక్ష పార్టీలతో సమావేశమైన వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్‌పై కలెక్టర్ సమీక్ష

స్థానిక ప్రజా ప్రతినిధులు పేరు లేకపోయినా తప్పొప్పులు ఉన్నా సరిచేసుకోండి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటర్ ప్రక్రియపై వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ అఖిలపక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. బుధవారం సమీక్ష సమావేశంలో కలెక్టర్ నందులాల్ మాట్లాడుతూ... వనపర్తి జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపీటీసీలు. జడ్పీటీసీలు. మున్సిపల్ కౌన్సిలర్లు. శాసనసభ్యులు. పార్లమెంట్ సభ్యులు. ఇందులో ఓటర్లుగా ఉంటారని తెలిపారు. ఓటర్ జాబితా ఇవ్వడం జరిగిందని ఎవరైనా ఓటర్ జాబితాలో పేర్లు లేకున్న మార్పులు చేర్పులు ఉన్న ఫారం 17 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధమైన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందో అదేవిధంగా ప్రవర్తన నియమాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ను ఉంటుందని తెలియజేశారు. ప్రచారానికి సంబంధించి ఎటువంటి అనుమతులు కావాలన్నా అన్ని పార్టీలకు సమాన అవకాశాలు ఇస్తూ పారదర్శకంగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లా కు సంబంధించిన స్థానిక సంస్థల ఓటర్లకు పోలింగ్ స్టేషన్ వనపర్తి ఆర్డిఓ కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ,ఆర్టీవో పద్మావతి,వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి కలెక్టర్ సి సెక్షన్ అధికారి రమేష్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్, తాసిల్దార్ లు, కలెక్టర్ సీసీ తిలక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ జమీల్,ఎంఐఎం పార్టీ నాయకులు ఎం ఏ రహీం,బిజెపి నాయకులు దాసోజు ప్రవీణ్, సిపిఎం నాయకులు మ%శీ%డ్ల రాజు, టిడిపి నాయకులు డ్యార పోగు బాలరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిమల్ల త్రినాథ్,ఎస్ వేనా చారి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

త్వరతిగతిన నాళాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి:

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి28 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,రెవిన్యూ , జలమండలి ,జిహెచ్ఎంసి అధికారులతో బుదవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా మైసమ్మ చెరువు, కాముని చెరువు అభివృద్ధి పనులపై చర్చించి వీటి గుండా వెళ్ళే నాళాలు ఎట్టి పరిస్థితుల్లో వర్షాకాలం వచ్చే సమయానికి పూర్తి కావాలని సూచించారు. అధికారులు ఆధునికన్న పనులు నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అల్లాపూర్ డివిజన్ లోని శబ్దార్నగర్ ,రాజీవ్ గాంధీ నగర్ నాలా అభివృద్ధి కొరకు ఈ సమావేశంలో చర్చించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉన్న ఎడల తెలియపరచాలని అన్నారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్య కూడా రాకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ సభియా గౌసుద్దిన్, ఎమ్మార్వో స్వామి, డి ఈ ఆనంద్, ఇరిగేషన్ ఎఇ లక్ష్మి నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం)గద్వాల పట్టణ పరిధిలో సమీపంలో గల రింగ్ రోడ్డుపై (ధరూర్ -అయిజ రోడ్డు) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. గద్వాల పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సమద్(47) బైక్ పై మంగళవారం రాత్రి గద్వాల నుంచి నోబుల్ స్కూల్ సమీపంలో గల రింగ్ రోడ్ మీదుగా అయిజ రోడ్డు వైపునకు వెళ్లుతుండగా అయిజ రోడ్డు నుంచి ధరూర్ వైపు వెళ్లుతున్న ఓ ఆటో ఢీ కొట్టగా సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతునికి భార్య షైనాజ్, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతి చెందిన సమద్ పుట్ బాల్ క్రీడాకారుడు కావడంతో పుట్ బాల్ క్రీడలో మంచి ప్రావీణ్యం కలదు. క్రీడాకారుడు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు

రైతులను అణిచివేస్తున్న మోడీ ప్రభుత్వం

కాంగ్రెస్ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి

కిసాన్ కాంగ్రెస్ ర్యాలీలో వనపర్తి రైతులు

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) పంటలకు కనీస మద్దతు ధర చెల్లించాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులను మోడీ ప్రభుత్వం క్రూరంగా అణచివేతకు పాల్పడడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ చేపట్టింది. బుధవారం కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని సంఘీభావం తెలిపారు . ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతులపై ఏమాత్రం గౌరవం, ప్రేమ లేని బిజెపి ప్రభుత్వం ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమేనని, సాగు చట్ట ఉద్యమంలో 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వం ఇప్పుడు రైతులు శాంతియుతంగా పంటకు కనీసం మద్దతు ధర కోసం పోరాడుతున్న రైతులపై క్రూరంగా కాల్పులు జరపడం బిజెపి ప్రభుత్వ విధానాన్ని బయటపెట్టిందన్నారు. కనీస మద్దతు ధర ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలని, రైతులపై పెట్టిన ఆక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ ర్యాలీలో నినాదాలతో హోరెత్తించారని తెలియజేసుకుంటున్నాం ఈ ర్యాలీలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగమ్ యాదవ్. ఆత్మకూర్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్ కుమార్ రెడ్డి, అమ్మ చింత కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, గంగాధర్ రెడ్డి, బాలరాజు, రాములు, ప్రభుదాస్, సవరన్న, రాజేందర్, నాగన్న, తిరుపతయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాల లో సంపూర్ణ పారిశుద్ధ్యనికి కృషి చేయాలి: పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్

తెలంగాణ మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్

హైదరాబాద్, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) మున్సిపాలిటీలలో ప్రజలు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా కమిషనర్లు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం దాన కిషోర్ సూచించారు. బుధవారం అంబేద్కర్ సచివాలయం లో రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరీ , క్యాలెండర్ లను ను రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. కృష్ణమోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి సాబెర్ ఆలీ , కోశాధికారి పి. శ్రీధర్ ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. శరత్ చంద్ర , తదితర మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం ముందు విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధికారులు

కొంపముంచిన ఒక్క నిమిషం నిబంధన

తొమ్మిది తరువాత ముగ్గురు విద్యార్థులు ఆగమైన ఇంటర్ విద్యార్థులు, పరీక్షకు దూరమైన వైనం..

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) తెలంగాణలో బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజు మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం అయ్యాయి. అయితే కొందరు విద్యార్థులు మాత్రం పరీక్షకు హాజరు కాలేకపోయారు.. ఇక పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఈ ఏడాది అధికారులు నిమిషం ఆలస్యమైనా పరీక్షా హాల్లోకి రానివ్వమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే పరీక్షా కేంద్రంలోకి అరగంట ముందే అనుమతించేలా అధికారులు కూడా వెసులుబాటు కల్పించారు. దీంతో విద్యార్థులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకున్నారు. అయితే కొందరు విద్యార్థులు మాత్రం సమయానికి ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకోకపోవడంతో పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారు. ఇదే క్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్ష సెంటర్ కు ముగ్గురు విద్యార్థులు ఆలస్యంగా రావడంతో వారికి అనుమతి లభించలేదు. ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులను పరీక్షా హాల్లోకి అనుమతించలేదు. విద్యార్థులు రోదించి కండతడి పెట్టిన పరీక్ష సెంటర్లోకి అనుమతి లభించలేదు. బస్సు ఆలస్యంగా వచ్చిందని ఇద్దరు విద్యార్థులు.. తనకు ఆరోగ్యం బాగో లేకపోవడంతో సమయానికి రాలేదని ఒక విద్యార్థి ప్రిన్సిపల్ పద్మావతి ముందు కంటతడి పెట్టిన ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎవరిని కూడా అనుమతించేది లేదని గట్టిగా తెలిపారు. దీంతో చేసేది లేక విద్యార్థులు వెండిదిరిగారు. పరీక్ష సెంటర్ దగ్గర పోలీస్ బందోబస్తు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని ఎస్సై చంద్రకాంత్ తెలిపారు.

బల్కిషాను శాలువాతో సత్కరిస్తున్న నాయకులు

హజ్ వెళ్తున్న బల్కిషాను నిలిచిన కొత్తకోట మండల నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన స్వర్గీయ మాజీ సర్పంచ్ కరీం మేనకోడలు బల్కిషా ను కొత్తకోట మండలం నాయకులు శాలువా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బల్కిషాను సన్మానించిన వారిలో మాజీ జెడ్పిటిసి రావుల జితేంద్ర నాథ్ రెడ్డి, రామకృష్ణాపురం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్న, జలంధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

గ్రేటర్ ప్రజలకు మున్సిపల్ శాఖ గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి...

వసూలు చేసేందుకు ఓటీఎస్ (వన్ టైం స్కీం)ను ప్రవేశపెట్టింది. తెలంగాణలో ఆర్థిక సంవత్సరం 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తిపన్ను బకాయిల మొత్తాన్ని పన్ను చెల్లింపుదారులు క్లియర్ చేస్తే,ఆస్తిపన్నుపై పేరుకుపోయిన బకాయి వడ్డీపై 90% మాఫీని ఆదేశించింది.ఉన్న బకాయిలను 10 శాతం వడ్డీతో ఈ పథకం కింద చెల్లించవచ్చని ప్రకటనలో డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ పేర్కొన్నారు.ఈ మేరకు జీవో నం 485 తీసుకొచ్చారు.ఈ గడువు అక్టోబరు 31తో గడువు ముగియనుంది.ఈ పథకం అమల్లోకి రావడానికి ముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి,2023 వరకు వడ్డీ/పెనాల్టీలతో మొత్తం ఆస్తి పన్ను బకాయిలను చెల్లించిన వారికి ఈ పథకం వర్తిస్తుంది.వడ్డీలో 90% దీనికి వ్యతిరేకంగా సర్దుబాటు చేయబడుతుంది.

తెలంగాణలో మోదీ టూర్ ఫిక్స్

మొదటి పేజీ తరువాయి...

12 గంటల వరకు ఆదిలాబాద్‌లో జరిగి బిజెపి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొంటారు. తర్వాత ఆదిలాబాద్ నుంచి నాందేడ్ మీదుగా తమిళనాడు బయలుదేరి వేళ్తారు. తమిళనాడులో కార్యక్రమాలు పూర్తి చేసుకొని తిరిగి 7.45 కి బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి రాజ్ భవన్ లోనే ప్రధాని బస చేయనున్నారు. ఆ తర్వాత మార్చి 5న ప్రధాని మోడీ సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు బేగం పేట్ ఎయిర్ పోర్టు నుంచి సంగారెడ్డి బయలుదేరి వేళ్తారు. 10.45 నుంచి 11:15 వరకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఆ తర్వాత సంగారెడ్డిలో బిజెపి భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తారు. ఆ సభ తర్వాత తిరిగి బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకొని అక్కడి నుంచి ఒడిశా బయలుదేరి వెళ్తారు. విజయ సంకల్ప యాత్రలతో ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల శంఖారావం పూరించిన బిజెపి.. ప్రధాని మోడీ రాకతో దాన్ని మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది. మోడీ పర్యటనలకు ఇప్పటికే భారీ ఏర్పాట్ల దిశగా పార్టీ వెళ్తోంది. మరోవైపు ప్రధాని మోడీ ఎలాంటి సందేశం ఇస్తారు.. తెలంగాణకు ఏం ప్రకటిస్తారన్న చర్చ మొదలైంది. ఇదిలాఉంటే.. పార్టీ అభ్యర్థులను కూడా ప్రకటించేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

తెలంగాణా ప్రభుత్వం నుండి అహోబిళ మఠంకు పట్టు వస్త్రాల సమర్పణ

ప్రభుత్వ ప్రతినిధిగా వెళ్లిన తెలంగాణా దేవదాయ శాఖ కమీషనర్ అనీల్ కుమార్

ఎస్కార్ట్ మధ్య ఘన స్వాగతం పలికిన ఏపీ ప్రభుత్వం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) అహోబిళంలోని రుద్రవరంకు తెలంగాణ దేవదాయశాఖ కమీషనర్ అనీల్ కుమార్, జోగుళాంబ ఆలయ ఇఓ పురేందర్ కుమార్ బుధవారం ఏపీ లోని అహోబిళ మఠానికి చెందిన రుద్రవరం నరసింహ స్వామి వారి ఆలయానికి తెలంగాణ ప్రభుత్వం నుండి పట్టువస్త్రాల సమర్పించారు. ఈ నెల 28వ తేది తెలంగాణ దేవదాయశాఖ కమీషనర్ అనీల్ కుమార్, జోగుళాంబ ఆలయ ఈఓ పురేందర్ కుమార్, చైర్మన్ కృనష్ణయ్య, ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ , ఏపీలోని నంద్యా రుద్రవరంకు చేరుకున్నారు. అక్కడి అర్చకులు నిర్వాహకులు వీరికి ఘన స్వాగతం పలికారు.

అహోబిళం మఠం పిలుపు మేరకు...

పూర్వం కాతీయ వంశంలోని ప్రతాపరుద్రవర్మ అహోబిళం దగ్గర లోని రుద్రవరం అనే గ్రామంలో వారి ఆలయం నిర్మాణం చేశారట. అయితే ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ... అహోబిళ మఠం వారు తెలంగాణ ప్రభుత్వానికి ఓ లేఖ రాశారు. కా నిర్మాణంతో ప్రతాపరుద్ర వర్మ కట్టించిన ఆలయంలో ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు జరుగుతన్నాయని, నాటి సాంప్రదాయానికి వన్నె తెచ్చేలా తరపున పట్టు వస్త్రాలు అందజేయాలని లేఖ రాశారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సదరు లేఖకు స్పందిస్తూ ఈ బాధ్యతలను రాష్ట్ర దేవదాయశాఖ . కొండా సురేఖకు అప్పగించారు. దీంతో దేవదాయశాఖ పట్టు వస్త్రాలు, ఇతర పూజా ద్రవ్యాలు, మంగళద్రవ్యాలను జోగుళాంబ ఆలయానికి అప్త కొండాసురేఖతో కలసి వెళ్లాల్సిందిగా ఆలయ ఈవో కు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా 28వ తేదీ తెలంగాణ దేవదాయశాఖ కమీషనర్ అనీల్ కుమార్ అహోబిళం దగ్గర లోని రుద్రవరంకు చేరుకోనున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణా ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇక్కడికి రావడం జరిగిందని అధికానరిక లాంచనాలతో పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది క్రీడా పోటీలలో పురుషుల విభాగంలో ఓవరాల్ చాంపియన్స్‌గా ఉత్తర తెలంగాణ జోన్ క్రీడాకారులు

మహిళల విభాగంతో పాటు సాంస్కృతిక, సాహిత్య పోటీలలో ఓవరాల్ చాంపియన్స్‌గా రాజేంద్రనగర్ జోన్ క్రీడాకారులు

పురుషుల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలచి ట్రోఫీ అందుకుంటున్న ఉత్తర తెలంగాణ క్రీడాకారులు

మహిళల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్స్ గా నిలచి ట్రోఫీ అందుకుంటున్న రాజేంద్రనగర్ జోన్ క్రీడాకారులు

పది బహుమతులు గెలుచుకున్న మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ త్రివేణి

సాంస్కృతిక, సాహిత్య విభాగంలో ఓవరాల్ చాంపియన్స్‌గా నిలచిన రాజేంద్రనగర్ జోన్ క్రీడాకారులు

వర్సిటీ రిగిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ, డాక్టర్ జె ల్లా సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న సెంట్రల్ తెలంగాణ జోన్‌కు చెందిన డాక్టర్ సల్లా సౌజన్య

డాక్టర్ త్రివేణి

ఐదు బహుమతులు గెలుచుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. లక్ష్మీ ప్రసన్న

ఆరు బహుమతులతో డాక్టర్ సల్లా సౌజన్య

రాజేంద్రనగర్ జోన్ క్రీడాకారులు

సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. వెంకటరమణ

బుద్వేల్, ఫిబ్రవరి28(ప్రభాత ఉదయం): మూడు రోజుల పాటు జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధనా సిబ్బంది క్రీడ,సాంస్కృతిక,సాహిత్య పోటీలు బుధవారం ముగిసాయి. మహిళా క్రీడా పోటీలలో రాజేంద్రనగర్ జోన్ జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ ని సాధించింది. సాంస్కృతిక,సాహిత్య పోటీలలోనూ రాజేంద్రనగర్ జోన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ని దక్కించుకొంది. పురుషుల క్రీడా పోటీలలో ఉత్తర తెలంగాణా జోన్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ని దక్కించుకుంది. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియం లో జరిగిన ముగింపు కార్యక్రమానికి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకట రమణ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.విజేతలందరికి బహుమతులు అందచేసారు. మూడు రోజుల పాటు వివిధ అంశాలలో మహిళలకు,పురుషులకి పోటీలు వేర్వేరు గా నిర్వహించారు. నాలుగు జోన్ ల నుంచి 119 మంది బోధన సిబ్బంది ఈ పోటీలలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమం లో విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ జె.సత్యనారాయణ, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ సి నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఇంఛార్జి ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ జె.సురేష్,ఓ ఎస్ ఏ డాక్టర్ రవీందర్ నాయక్ , రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ సుహాసిని, డాక్టర్ లతీఫ్ బాషా, డాక్టర్ సి వి సమీర్ కుమార్, డాక్టర్ పద్మ వేణి లు పాల్గొన్నారు.

పోటీలలో ప్రతిభ కనబరిచిన డాక్టర్ త్రివేణి

వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది క్రీడా సాంస్కృతిక సాహిత్య పోటీలలో మైక్రో బయాలజీ విభాగం హెడ్ డాక్టర్ త్రివేణి అత్యంత ప్రతిభ కనబరిచి పది బహుమతులను గెలుచుకొని అందరి అభినందనలు పొందుకున్నారు. సెంట్రల్ తెలంగాణ జోన్ కు చెందిన డాక్టర్ సల్లా సౌజన్య డ్రామా, క్విజ్ , ఎస్సే రైటింగ్ , టేబుల్ టెన్నిస్ , గ్రూప్ డాన్స్, ఎలక్యూషన్ విభాగాలలో ఆరు బహుమతులను గెలుచుకున్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయో టెక్నాలజీ ప్లాంట్ బ్రీడింగ్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ లక్ష్మీప్రసన్న ఐదు బహుమతులను గెలుచుకున్నారు. వీరితోపాటు ఉత్తర తెలంగాణకు చెందిన మంజు భార్గవి , ప్రజ్ఞ లు ఐదు కంటే ఎక్కువ మొత్తంలో బహుమతులను గెల్చుకున్నారు.

వ్యవసాయం గురించి విద్యార్థుల కు విస్తరిస్తున్న శాస్త్రవేత్తలు

ఐఐఆర్ఆర్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు

13 పాఠశాలల విద్యార్థులు ఐ ఐ ఆర్ ఆర్ సందర్శన

వరి, వ్యవసాయం గురించి విద్యార్థుల కు అవగాహన

నేషనల్ సైన్స్ డే లో విద్యార్థులు

బుద్వేల్, ఫిబ్రవరి28(ప్రభాత ఉదయం) : నేషనల్ సైన్స్ డే సందర్భంగా రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐ ఐ ఆర్ ఆర్) లో బుధవారం విద్యార్థులకు వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఐఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరం ఆధ్వర్యంలో ఈ సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. దేశ ప్రజలకు పౌష్టికాహారం అందజేయాలంటే వ్యవసాయ రంగం బాగుండాలని సూచించారు. విద్యార్థులు వ్యవసాయ విద్యపై ఆకర్షితులయ్యేటట్లు వారికి వ్యవసాయ రంగం గురించి వివరించారు. వరి సాగుకు సంబంధించి వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు వివరించారు. నారు వేసి అది మొలకెత్తి పంట చేతికి వచ్చేవరకు చేపడుతున్న సాగు వివరాలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్ వి ఎస్ స్వామీ, డాక్టర్ హరి ప్రసాద్ , డాక్టర్ సాయి ప్రసాద్ , డాక్టర్ ప్రసాద్ బాబు , డాక్టర్ మహేందర్ కుమార్ , డాక్టర్ ముత్తు రామన్, డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ, డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డాక్టర్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

విద్యార్థుల తో ఐఐఆర్ఆర్ డైరెక్టర్ మీనాక్షి రామన్ సుందరం

వరి పంట గురించి విద్యార్థులకు విస్తరిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రదర్శన ను తిలకిస్తున్న జాతీయ వరి పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరం

బాబుల్ రెడ్డి నగర్ శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్

శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బోయ నాగలక్ష్మి ని సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

సైన్స్ టీచర్లు జి. యాదయ్య, ఎం. ప్రవీణ లను సన్మానిస్తున్న శ్రీ విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం

రాకెట్ లాంచర్ వద్ద రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు

సోలార్ పద్ధతి ద్వారా గొడుగుకు ఫ్యాన్ అమర్చిన విద్యార్థులు రాంచరణ్, శరత్ లు

సైన్స్ ఎక్సిబిషన్ ను తిలకిస్తున్న కరస్పాండెంట్ బోయ లక్ష్మణ్, ప్రిన్సిపల్ నాగలక్ష్మి లు

అటల్ థింకింగ్ యూనిట్ ద్వారా ప్రతిమ లను తయారు చేసి చూపుతున్న విద్యార్థులు యస్వంత్, వైద్యనాథ్ లు

ఆర్ట్ గ్యాలరీలో విద్యార్థులు రామ్ ఆశిష్, చణ్వీర్‌లతో ఉపాధ్యాయులు

చిన్నారుల వేషధారణ

సైన్స్ ఎక్సిబిషన్ ను తిలకిస్తున్న తల్లిదండ్రులు

అతిథులను సన్మానిస్తున్న బోయ లక్ష్మణ్

200ల ప్రదర్శనలు

బుద్వేల్, ఫిబ్రవరి28(ప్రభాత ఉదయం) : పోటీ ప్రపంచంలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి రాజేంద్రనగర్ మండలంలో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు చేస్తున్న కృషి అభినందనీయమని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి జి శరవన్ కుమార్ అన్నారు. నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకుని మైలార్ దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ లో గల శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ బోయ లక్ష్మణ్ , ప్రిన్సిపల్ బి నాగలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను బుధవారం ఆయన సంఘం ప్రతినిధులు యాదగిరి, మధుసుదన్ రావు, వాజిద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శరవన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ విద్యానికేతన్ ఉపాధ్యాయుల ప్రోత్సాహం తో 200 ప్రదర్శనలను విద్యార్థులు చేశారని ఇది అద్భుతమైన ప్రదర్శన అన్నారు. సైన్స్ అంటే జీవన విధానంలో ఒక భాగం అన్నారు. ప్రతిరోజు మనం చేసే పనులన్నీ సైన్స్ తో ముడిపడి ఉంటాయన్నారు. విద్యార్థులు ఆ పనులను పరిశీలించి చూస్తే వాటిలో దాగి ఉన్న సైన్స్ అర్థం తెలుస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోయ లక్ష్మణ్, ప్రిన్సిపల్ నాగలక్ష్మి లు తమ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించి సైన్స్ ప్రదర్శనలను నిర్వహించడానికి కృషిచేసిన సైన్స్ టీచర్లు జి యాదయ్య , ఎం ప్రవీణ లను అభినందించి సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా వచ్చిన జి శరవన్ కుమార్, యాదగిరి, మధుసూదన్ రావు, వాజిద్ లను పాఠశాల తరఫున సన్మానం చేశారు.

ఘనంగా రుద్రోజువారి వివాహ మహోత్సవం

వధువు వరుడు... ప్రియాంక అరవింద్

వివాహ మహోత్సవంలో రుద్రోజ్ వారి కుటుంబ సభ్యులు

హాజరైన పలువురు ప్రముఖులు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28, (ప్రభాత ఉదయం) ప్రముఖ సంఘ సేవకులు, బాబుల్ రెడ్డి నగర్ వాసులు రుద్రోజు కుమార్ ముదిరాజ్ కుమారుడు రుద్రోజ్ అరవింద్ , ప్రియాంకల వివాహం ఎంతో వైభవంగా జరిగింది. బుధవారం నగర శివారులోని కొంపల్లి లో ఉన్న చంద్రా రెడ్డి గార్డెన్ లో ఈ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ వివాహ వేడుకల్లో ప్రభాత ఉదయం ఎడిటర్ కోట్ల చంద్రకాంత్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, రాము గౌడ్, జయప్రకాశ్ నేత, మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, సోమ శ్రీనివాస్ గుప్తా, అర్థం శీను గుప్తా, సాయి, అశోక్ కుమార్, రవి, సందీప్ గుప్తా, లింగం, మల్లేష్, బాల్ రాజ్, కిషన్ నాయక్, నాగరాజు, లోకేష్, ఆంజనేయులు గుప్తా తదితరులతోపాటు రాజేంద్రనగర్ సర్కిల్ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై అరవింద్, ప్రియాంక దంపతులను ఆశీర్వదించారు.


వివాహ మహోత్సవానికి హాజరైన పలువురు ప్రముఖులు

శివాన్స్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులు

ఘనంగా మాస్టర్ శివాన్స్ పుట్టినరోజు వేడుకలు

శంషాబాద్, ఫిబ్రవరి 28, (ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు మనోహర్. పద్మల మనవడు మాస్టర్ శివాన్స్ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాన్స్ రెండవ పుట్టినరోజు వేడుకలను శంషాబాద్ లోని ఫామ్ హౌస్ లో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పద్మ మనోహర్లా కుమారుడు, కోడలు బొడ్డు నిహాల్ కుమార్, శ్రావణ లక్ష్మిల ఏకైక కుమారుడు శివాన్స్ రెండవ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు ఆశీర్వదించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో అమ్మమ్మ రేగొండ రమాదేవి, తాత రేగొండ రాములు, మేనమామ రేగొండ వినయ్, తాత చిన్ని ప్రభాకర్ తదితరులు మాస్టర్ శివాన్స్ ను ఆశీర్వదించారు.

నార్మ్‌లో సైన్స్ డే వేడుకలు

విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు



నార్మ్‌లో విద్యార్థులు

బుద్వేల్, ఫిబ్రవరి28(ప్రభాత ఉదయం) : నేషనల్ సైన్స్ డే సందర్భంగా రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్(నార్మ్) లో బుధవారం సైన్స్ డే వేడుకలు నిర్వహించారు . అత్తాపూర్ కు చెందిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు నార్మ్ ను సందర్శించి ఇక్కడ జరుగుతున్న విద్య పరిశోధనల గురించి తెలుసుకున్నారు. వర్చువల్ విధానంలో నార్మ్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ రావు విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయం ఇతర ప్రధాన విజ్ఞాన శాస్త్రాలు భవిష్యత్తులో దేశం యొక్క డిమాండ్లను పరిష్కరిస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం యువత , విద్యార్థులలో శాస్త్రీయ భావాలను పెంపొందించడానికి ఫిబ్రవరి 28న నార్మ్ లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. 1928 ఫిబ్రవరి 28న భారతీయ ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ ప్రభావాన్ని కనుగొన్న గుర్తుగా జాతీయ సైన్స్ డే దినోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, నీరు, విద్యుత్ లను పొదుపుగా వాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 2047 నాటికి ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామి దేశంగా ఉండే విధంగా చూడాలన్నారు. సైన్స్ టెక్నాలజీ కెరీర్లను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు . కృషి , పట్టుదల నిబద్ధతతో అది సాధ్యమవుతుందన్నారు. సైన్స్ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో నార్మ్ కు చెందిన డాక్టర్ లక్ష్మణ్ ఆయిరే, డాక్టర్ కీర్తి రంజాన్ బరాల్, గుత్తికొండ అనీజ, డాక్టర్ వెంకట కుమార్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె అన్నపూర్ణ లు పాల్గొన్నారు.

బియ్యం నిల్వలకు సంబంధించిన పత్రాలను సివిల్ సప్లై ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు చూపుతున్న గోదాము నిర్వాహకులు వీరేందర్

టాటా నగర్‌లో బియ్యం నిల్వ ఉంచిన గోదాముల పై సివిల్ సప్లై ఎన్ఫోర్సుమెంట్ విభాగం అధికారులు దాడి

బుద్వేల్, ఫిబ్రవరి28(ప్రభాత ఉదయం): మైలార్ దేవ్ పల్లి డివిజన్ టాటా నగర్ లో పెద్ద ఎత్తున గోదాముల్లో బియ్యం నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం అధికారి రఘునందన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. గోదాముల్లో పెద్ద ఎత్తున బియ్యం నిల్వ ఉంచినట్లు కనుగొన్నారు . వివిధ బ్రాండ్ల పేరుతో ఈ బియ్యం ఉన్నాయని తెలిపారు. అయితే ఆ గోదాముల నిర్వాహకులు వీరేందర్ మాత్రం తాము ఇతర రాష్ట్రాల నుంచి బియ్యాన్ని తీసుకువచ్చామని రసీదులను చూపెట్టారు. బియ్యం నమూనాలను ల్యాబ్ కు పంపించి నిఘా ఏర్పాటు చేశామని ఎన్ఫోర్స్ మెంట్ అధికారి రఘునందన్ తెలిపారు. ల్యాబ్ నుంచి వచ్చిన పరీక్షల తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అత్తాపూర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభిస్తున్న ఎస్ ఐ మౌనిక

అత్తాపూర్ శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

బుద్వేల,ఫిబ్రవరి28(ప్రభాత ఉదయం): అత్తాపూర్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ ఫేయిర్ నిర్వహించారు. ఇందులో ఒకటవ తరగతి విద్యార్థుల నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు పాల్గొని తమ ఆలోచనలతో రూపుదిద్దుకున్న పలు ప్రదర్శనలు చేపట్టారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు వినూత్నమైన రీతిలో ప్రదర్శనలు చేశారు. అధ్యాపకులు విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చి ఆహారంలో ఎలాంటి వస్తువులను తీసుకోవాలి అని వివరించారు . కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్ప , ఎస్ఐ మౌనిక, డాక్టర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన లను తిలకిస్తున్న అతిథులు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకున్నప్పుడే మంచి భవిష్యత్: ఎమ్మెల్యే జిఎం

పదో తరగతి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

కొత్తకోట, ఫిబ్రవరి 28(ప్రభాత ఉదయం) విద్యార్థులు తమ పాఠ్యాంశాలతో పాటు నైపుణ్యం పెంపొందించుకున్నప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి సూచించారు. బుధవారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి సౌజన్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట, మదనాపురం మండలాలకు సంబంధించిన 10 తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ సంస్థకు చెందిన ఇంటర్నేషనల్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు , తదితర మోటివేటర్స్ తో మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలన్నారు. పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు, పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షల సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ఒత్తిడి గురి కావద్దన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న జగదీశ్వర్ గౌడ్

ప్రభుత్వం సహకారంతో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

ఇంటర్, పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్.

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 28 (ప్రభాత ఉదయం) లక్ష్యం కోసం కనేకలలు కమ్మనివే, కానీ చేరుకునే మార్గంలో ముల్లుంటాయి, భయపడి ఆగిపోతే జీవితం ఎడారి. దాటి వెళ్లగలిగితే విద్యార్థి జీవితం పూలవనం అవుతుందని, కాబట్టి పరీక్షలు వ్రాసే విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి తల్లిదండ్రుల ఆశయాలను, ఆలోచనలను గౌరవించి, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు, కన్న ఊరికి మంచి పేరు వచ్చేవిధంగా ముందుకు సాగాలని వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. బుదవారం అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ ను ఆయన ప్రారంభించారు. వచ్చే నెలలో ప్రారంభం అయ్యే పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు భారతీయ హై స్కూల్ మరియు ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్ ఏరాటు చేసిన పరీక్ష పాడ్స్, స్టేషనరీని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు, దుర్గేష్, రెహమాన్, శివ, నవాజ్, సయ్యద్, రఫీ, లోకేష్, అబ్దుల్, రాజా, బాలు, నారాయణ, తిరుపతయ్య, సాయిరాం మహిళా నాయకురాలు అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.